క్లుప్తంగా

నేటి నుంచి సీఎం కప్ క్రీడా పోటీలు

మొయినాబాద్ రూరల్: యువ క్రీడాకారులను గుర్తించి వారిలో నైపుణ్యం వెలికి తీసేందుకు ప్రతిష్ఠాత్మకంగా సీఎం కప్ పోటీలను శనివారం నుంచి నిర్వహించనున్నట్లు మండల అభివృద్ధి అధికారి సంధ్య పేర్కొన్నారు. శుక్రవారం మొయినాబాద్ మండల పరిషత్ కార్యాలయంలో క్రీడలకు సంబంధించిన కమిటీని ఏర్పాటు చేశారు. మండల ప్రత్యేక అధికారి తహసీల్దార్, మండల విద్యాధికారి, పోలీస్, పీడీలు సీనియర్ ప్లేయర్‌లతో కమిటీని నియమించామని తెలిపారు. ఈ సందర్భంగా ఈ కమిటీలోని వారందరూ సీఎం కప్ క్రీడల పోటీలకు సంబంధించి గ్రామాల్లో దరఖాస్తులు స్వీకరించి నిర్వహించాలని సూచించారు. గ్రామాల్లో ప్రాథమిక పాఠశాలల్లోని ప్రధానోపాధ్యాయుల వద్ద పేర్లు నమోదు చేసి ఆన్‌లైన్లో నమోదు చేయాలన్నారు. గ్రామస్థాయిలో గెలిచిన క్రీడాకారులను డిసెంబర్ 10, 11, 12 తేదీల్లో మండల స్థాయి పోటీలు నిర్వహిస్తారని పేర్కొన్నారు. అథ్లెటిక్, కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, యోగా, ఫుట్‌బాల్ పోటీలు ఉంటాయని సబ్‌జూనియర్, జూనియర్, సీనియర్ విభాగాల్లో నిర్వహించబడతాయని తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారులు గ్రామ స్థాయిలో రిజిస్ట్రేషన్ చేసుకుని మండల స్థాయిలో గెలిస్తే జిల్లా స్థాయిలో ఆడాలని తెలిపారు. మరింత సమాచారం కోసం 8074482273, 9849001248లో సంప్రదించాలని కోరారు.

ఆలయ అభివృద్ధికి కృషి

కమిటీ సభ్యులు పొన్న సుధాకర్‌రెడ్డి, దోనూరి గోపాల్



చెక్కు అందజేస్తున్న రాహుల్‌గుప్తా

షాబాద్: దాతల సహకారంతో ఆలయ అభివృద్ధికి కృషి చేస్తామని కమిటీ సభ్యులు పొన్న సుధాకర్‌రెడ్డి, దోనూరి గోపాల్ అన్నారు. సాయిరెడ్డిగూడ శ్రీ మల్లికార్జున స్వామి ఆలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజల అనంతరం ఆలయ పునఃనిర్మాణానికి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మధుసూదన్‌రెడ్డి రూ.50వేలు, రియల్‌ఎస్టేట్ వ్యాపారి దండు రాహుల్ గుప్తా రూ.21వేల ఆర్థికసాయం ప్రకటించి ఆలయ కమిటీ సభ్యులకు చెక్కు అందజేశారు. ఈ సందర్భంగా దాతలను గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సులోచన శేఖర్‌రెడ్డి, యాదయ్య, ఆలయ కమిటీ నిర్వాహకులు విఠలయ్య, శంకరయ్య, వెంకట్‌రెడ్డి, సాయిరెడ్డి, ముత్యాల్‌రెడ్డి, హనుమంతు, కరుణాకర్, అశోక్, గోపాల్‌రెడ్డి, మల్‌రెడ్డి, యాదయ్య, వేమారెడ్డి, వెంకట్‌రెడ్డి, శ్రీశైలం, యాదయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

పరిశోధనలు భవిష్యత్ తరానికి ఉపయోగపడాలి

జేబీఆర్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ వెంకటరమణారెడ్డి



ప్రసాద్‌ను సన్మానిస్తున్న కళాశాల అధ్యాపకులు తదితరులు

మొయినాబాద్ రూరల్: పరిశోధనలు భవిష్యత్ తరానికి ఉపయోగపడాలని జేబీఆర్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ వెంకటరమణారెడ్డి పేర్కొన్నారు. అధ్యాపకులుగా విధులు నిర్వహిస్తు వివిధ అంశాలపై పరిశోధనలు చేసి డాక్టరేట్ పొందడం అభినందనీయమని ప్రిన్సిపాల్ వెంకటరమణారెడ్డి పేర్కొన్నారు. జోగిన్‌పల్లి బీఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మిషన్ లర్నింగ్ డిపార్ట్‌మెంట్‌లో హెచ్‌వోడీగా పని చేస్తున్న ఎంఎంఎల్ఎం ప్రసాద్ తమిళనాడులోని కొయంబత్తూర్ యూనివర్సిటీలో థైరాయిడ్ వ్యాధి వాటి లక్షణాలపై నిర్వహించిన పరిశోధనపై ఆయనకు డాక్టరేట్ ప్రదానం చేశారు. శుక్రవారం బీఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రసాద్‌ను సన్మానించి అభినందించారు. అనంతరం ప్రిన్సిపల్ వెంకటరమణారెడ్డి మాట్లాడారు. అధ్యాపకులు పరిశోధనలు ఎన్ని చేసిన తక్కువేనని, చేస్తున్న పరిశోధనలు నేటి సమాజంతో పాటు భవిష్యత్ తరాలకు ఉపయోగపడేలా ఉండాలన్నారు.

పుస్తెమెట్టెల అందజేత

కేశంపేట: పేదింటి వివాహానికి మాజీ సర్పంచ్ తన వంతు సాయం అందజేశారు. మండల పరిధిలోని పాపిరెడ్డిగూడలో మంజుల కూతురు శైలజ వివాహానికి శుక్రవారం మాజీ సర్పంచ్ తాండ్ర విష్ణువర్ధన్‌రెడ్డి తన తల్లి విజయలక్ష్మి ద్వారా పుస్తెమెట్టెలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు నరేందర్, మంజుల తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ సేవలు చిరస్మరణీయం

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేడ్కర్ వర్ధంతిని శుక్రవారం ఆయా మండలాల్లో, ప్రభుత్వ కార్యాలయాల్లో, పాఠశాలల్లో, ఎమ్మార్పీఎస్, అంబేడ్కర్ యువజన సంఘాల ఆధ్వర్యంలో రాజకీయ నాయకులు, అధికారులు, ఆయన చిత్రపటానికి, విగ్రహాలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడారు. అంబేడ్కర్ ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని పేర్కొన్నారు. ఎమ్మెల్యేలు కాలె యాదయ్య, వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ అంబేడ్కర్ భారత రాజ్యాంగాన్ని రాయడంతో పాటు, దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసేందుకు ఎంతో శ్రమించారని గుర్తు చేశారు.



చేవెళ్ల: నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కాలె యాదయ్య, కాంగ్రెస్ నాయకులు



షాద్‌నగర్ రూరల్: అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లిశంకర్



కొత్తూరు: ఇన్ముల్‌నర్వలో నివాళులర్పిస్తున్న నాయకులు



కేశంపేట: నివాళులర్పిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు



షాబాద్: నివాళులర్పిస్తున్న జెడ్పీటీసీ మాజీ సభ్యులు లక్ష్మిరాజేందర్‌గౌడ్, మాజీ సర్పంచ్‌లు సుబ్రమణ్యేశ్వరి రవీందర్, వెంకట్‌యాదవ్ తదితరులు



కొందుర్గులో నివాళులర్పిస్తున్న రాజకీయ, ప్రజాసంఘాల నాయకులు



షాబాద్: నివాళులర్పిస్తున్న జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మధుసూదన్‌రెడ్డి



షాద్‌నగర్ రూరల్: నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు అందెబాబయ్య, తదితరులు



చేవెళ్ల: నివాళులర్పిస్తున్న కాంగ్రెస్, సీపీఐ, యువజన సంఘాల సభ్యులు



శంకర్‌పల్లి: అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే యాదయ్య, నాయకులు, విద్యార్థులు



షాబాద్: నివాళులర్పిస్తున్న తెలంగాణ జనసమితి డివిజన్ కన్వీనర్ నాగని రామకృష్ణ, మాజీ ఎంపీటీసీ పాండు, తదితరులు



మొయినాబాద్‌లో నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

దివ్యాంగులు ఆత్మస్థైర్యంతో ముందుకెళ్లాలి

ఎంఈఓ లక్ష్మణ్‌నాయక్

షాబాద్: దివ్యాంగులు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలని షాబాద్ ఎంఈఓ లక్ష్మణ్‌నాయక్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని తాళ్లపల్లి ప్రాథమిక పాఠశాలలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దివ్యాంగులు మనోధైర్యంతో ఉండి తమ పిల్లలకు సైతం ఆత్మస్థైర్యం కల్పించాలన్నారు. వారు అన్నిరంగాల్లో రాణించేలా తోడ్పాటునందిచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయుడు విష్ణువర్ధన్‌రెడ్డి, ఉపాధ్యాయులు అంజయ్య, కృష్ణ, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంఈఓ లక్ష్మణ్‌నాయక్

అక్రమ అరెస్టులు బాధాకరం

చేవెళ్ల: బీఆర్‌ఎస్ మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు, ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డిల అక్రమ అరెస్టును నిరసిస్తూ మండల బీఆర్‌ఎస్ నాయకులను ఆందోళనలు చేయనీయకుండా పోలీసులు ముందస్తుగా అరెస్టులు చేశారు. శుక్రవారం రాష్ట్ర వ్యాప్తంగా బీఆర్‌ఎస్ నాయకులు నిరసనకు పిలుపునివ్వడంతో పోలీసులు ఎక్కడికక్కడే ముందస్తు అరెస్టులు చేశారు. అరెస్టయిన వారిలో బీఆర్‌ఎస్ నాయకులు పి. ప్రభాకర్, కర్నె శివప్రసాద్, బి. నర్సింలు, రాంప్రసాద్, వెంకటేశ్, గని, ఎల్లయ్య, తదితరులు ఉన్నారు.

కేశంపేటలో..

కేశంపేట: ఎమ్మెల్యేలు హరీశ్‌రావు, కౌశిక్‌రెడ్డికి అరెస్టులకు నిరసనగా బీఆర్‌ఎస్ శ్రేణులు ఆందోళన చేపట్టే అవకాశం ఉంటుందని నేపథ్యంలో శుక్రవారం పలువురు పార్టీ నేతలను పోలీసులు అదులోకి తీసుకున్నారు. పోలీసులు అరెస్ట్ చేసిన వారిలో పీఏసీఎస్ చైర్మెన్ గంగ్ర జగదీశ్వర్‌గౌడ్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు మురళీధర్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు తలసాని వెంకట్‌రెడ్డి, కమ్మేకర్ నవీన్‌కుమార్, మండల కోఆప్షన్ మాజీ సభ్యులు జమాల్‌ఖాన్, శ్రీనివాస్, మల్లేష్‌యాదవ్, దశరథ, సాజిద్, ప్రభాకర్‌రెడ్డి, వెంకటేష్ తదితరులు ఉన్నారు. వీరిని పోలీసులు సొంతపూచీకత్తుపై విడుదల చేశారు.

మొయినాబాద్‌లో..

మొయినాబాద్: బీఆర్‌ఎస్ నేతలను అక్రమ అరెస్టులు చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందని రాష్ట్ర నాయకుడు కొంపల్లి అనంతరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం బీఆర్‌ఎస్ తలపెట్టిన నిరసన కార్యక్రమాన్ని అడ్డుకునేందుకు పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. మొయినాబాద్ మండలంలోని పలువురు బీఆర్‌ఎస్ నాయకులను పోలీసులు ఉదయమే వారి ఇంటికి వెళ్లి అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. మధ్యాహ్నం వరకు పోలీస్‌స్టేషన్‌లో ఉంచి సొంత పూచీకత్తుపై విడుదల చేశారు. అరెస్టయిన వారిలో ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ రవుఫ్, దేశమొళ్ల ఆంజనేయులు, శుకూర్, నత్తిరెడ్డి, అంజయ్యగౌడ్, సుధాకర్‌యాదవ్, గణేష్‌రెడ్డి, పరమేష్, ప్రవీణ్‌కుమార్, హర్షద్, లక్ష్మణ్, రాజు, అలీమ్, సిరాజ్, ఆసిఫ్, ఖయ్యూం తదితరులు ఉన్నారు.

కొత్తూరు: అక్రమ అరెస్టులు బాధాకరమని బీఆర్‌ఎస్ నాయకులు పేర్కొన్నారు. బీఆర్‌ఎస్ అగ్ర నాయకులను అక్రమంగా అరెస్టు చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. శుక్రవారం ముందస్తుగా పలువురు బీఆర్‌ఎస్ నాయకులను అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా వారు పోలీస్ స్టేషన్లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకొచ్చిన అనంతరం ఇచ్చిన హామీలు అమలు చేయకుండా కాలయాపన చేస్తుందని విమర్శించారు. బీఆర్‌ఎస్ ప్రజల పక్షాన పోరాటం చేస్తుందని, హామీలు అమలు చేసేవరకు వదలబోమని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కే. శ్రీనివాస్‌గౌడ్, దేవేందర్‌యాదవ్, మెండెకృష్ణ, డోలీ రవీందర్, కోస్గి శ్రీనివాస్, మాదారం నర్సింలుగౌడ్, రాజశేఖర్, రవి, సోమ్లనాయక్ తదితరులు పాల్గొన్నారు.



చేవెళ్ల: పోలీసుల అదుపులో బీఆర్‌ఎస్ నాయకులు



మొయినాబాద్ ఠాణా ఆవరణలో బీఆర్‌ఎస్ నాయకులు



కొత్తూరు: స్టేషన్ ఎదుట మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ నాయకులు

నియోజకవర్గం అభివృద్ధికి కృషి



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే యాదయ్య, తదితరులు

ఎమ్మెల్యే యాదయ్య

శంకర్‌పల్లి: నియోజకవర్గం అభివృద్ధికి కృషి చేస్తానని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. శుక్రవారం శంకర్‌పల్లి మున్సిపాలిటీలో రూ. 21.40కోట్ల టీయూఎఫ్ఐడీసీ నిధులతో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు మున్సిపల్ చైర్‌పర్సన్ విజయలక్ష్మితో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. రాబోవు రోజుల్లో శంకర్‌పల్లి మున్సిపాలిటీ మరింత అభివృద్ధి చెందుతోందని, దీనికి ప్రతిఒక్కరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. రాజకీయాలు కేవలం ఎన్నికల వరకే ఉండాలని, అభివృద్ధిలో అందరూ కలిసి ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ శ్రీనివాస్, వైస్‌చైర్మన్ వెంకట్‌రాంరెడ్డి, కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, నాయకులు జనార్ధన్‌రెడ్డి, ప్రవీణ్, అశోక్, గోపాల్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, గోపాల్, కాశెట్టి మోహన్, రాంచెందర్ తదితరులు పాల్గొన్నారు.

కందిలో సస్యరక్షణ చర్యలు తప్పనిసరి

సాంకేతిక అధికారి రామకృష్ణ, డాక్టర్ గౌతమ్ వీర్ చౌహాన్



రేగడిదోస్వాడలో కంది పంటను పరిశీలిస్తున్న రామకృష్ణ, డాక్టర్ గౌతమ్ వీర్ చౌహాన్, రత్నాకర్

షాబాద్: కంది సాగులో రైతులు సస్యరక్షణ చర్యలు తప్పనిసరిగా పాటించాలని సాంకేతిక అధికారి రామకృష్ణ, డాక్టర్ గౌతమ్ వీర్ చౌహాన్ సూచించారు. శుక్రవారం వారు రేగడిదోస్వాడ, తిర్మలాపూర్, బొబ్బిలిగామ, ముద్దెంగూడ గ్రామాల్లో రైతులు సాగు చేసిన కంది పంటలను సేవా స్ఫూర్తి ఫౌండేషన్ ప్రాజెక్టు మేనేజర్ రత్నాకర్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. టీడీఆర్‌జీ-59 తెలంగాణ కంది-3 రకం విత్తనాలను గతంలో రైతులకు పంపిణీ చేశామన్నారు. ఈ పంటలను సాగు చేసిన రైతులను కలిసి సస్య రక్షణ పద్ధతులపై అవగాహన కల్పించారు. ప్రస్తుతం కంది పంటలో కాయ తొలుచుపురుగు, రసం పీల్చే పురుగులు, వివిధ తెగుళ్ల నివారణకు క్లోరాన్ నింట్రాప్రోల్ 20 లీటర్ల నీటికి 12 ఎంఎల్ లేదా, ఫ్లూబెండమైడ్ 8-10 ఎంఎల్. పిండి నల్లి కోసం ప్రొనోఫాస్ 3.మి.లీ మొత్తం మొక్కను పూర్తిగా తడిచేలా పిచికారీ చేయాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో రైతులు పీసరి మాధవరెడ్డి, మల్లారెడ్డి, రవీందర్‌రెడ్డి, సురేశ్, తదితరులున్నారు.